వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు

సాక్షి, నెట్‌వర్క్: ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీజేపీ నాయకులు కొండయ్య అన్నారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అలాగే మండలంలోని కాట్రేవ్‌పల్లిలో కర్రెమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈమేరకు.. కర్రెమ్మ దేవతను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, గడ్డంపల్లి హన్మంతు, బి.శ్రీనివాసులు, గోపాలం, రవికుమార్, వెంకటేష్, చిన్న కొండయ్య, కావలి తాయప్ప, ఆంజనేయులు, కార్తీక్, శ్రీనివాస్, ఆనంద్, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● ఊట్కూరు మండలంలోని పులిమామిడిలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి మాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరయ్యగౌడ్, నాయకులు కురుమయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్, అశోక్, మల్లేష్ పాల్గొన్నారు.

● మరికల్ మండలంలోని ఆయా గ్రామాల్లో వాల్మీకి విగ్రహాలకు బ్రాహ్మణులు సుందరయ్యశర్మ ద్వారా పూజలు చేయించారు. అనంతరం గ్రామస్తులకు తీర్థప్రసాదలతోపాటు అన్నదానం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరన్న పూజలు చేసి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నర్సింహులు, చంద్రప్ప, తిరుపతయ్య, వీరన్న, రాజేష్, అవినాస్, ఆంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● మాగనూర్‌లోని స్థానిక బస్టాండ్ చౌరస్తాలో వాల్మీకి మహర్షి జయంతిన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు వాకిటి శ్రీనివాసులు, అశోక్‌గౌడ్, వేణు, కృష్ణయ్య, శంకర్, అజయ్ పాల్గొన్నారు.



మక్తల్‌లో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మాగనూర్‌లో..



ఊట్కూర్‌లో వాల్మీకి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



మరికల్‌లో

క్లుప్తంగా

ఏఈకి సన్మానం..



మరికల్: మండల విద్యుత్‌శాఖ ఏఈగా వెంకటనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు.. మండల ఏఈగా ఉన్న రవికాంత్ మహబూబ్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ నుంచి మరికల్ ఏఈగా వెంకటనారాయణ బదిలీపై వచ్చారు. ఈ మేరకు.. ట్రాన్స్‌కో సిబ్బంది కొత్తగా వచ్చిన ఏఈని సన్మానించారు.

విద్యుత్ శాఖ ఏఈగా వెంకటేష్

కోస్గి: నూతన విద్యుత్ శాఖ ఏఈగా వెంకటేష్ గురువారం విధుల్లో చేరారు. జిల్లా ఎస్పీఎం ఏఈగా పనిచేస్తున్న వెంకటేష్‌ను కోస్గి ఏఈగా నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏఈగా పనిచేసిన పర్వతాలు హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఏఈకి స్థానిక ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ట్రాన్స్‌కో ఉద్యోగులు అరుణ్ కుమార్, మల్కయ్య, శ్రీనివాస్, రంగయ్య, రాంచందర్, రాములు నాయక్ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి



ధన్వాడ: భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుని నష్టపరిహారం అందజేయాలని కోరుతూ.. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ సింధుజాకు వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు మాకం సురేందర్, నాయకులు గోవర్ధన్‌గౌడ్, రాంచంద్రయ్య, శివరాజ్, కురుమూర్తి, బస్వరాజ్, రఘు, చిన్నఎల్లయ్య ఉన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కృష్ణా: మండలంలోని కున్సిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం విజయరాజ్ తిలక్ సూరిస్వర్‌జీ జన్మదినం సందర్భంగా జైనమందిరం ట్రస్ట్ భ్యులు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ మేరకు.. ట్రస్ట్ సభ్యులు శ్రేణికుమార్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు అనుసూయమ్మ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు రూ. 35వేల విలువగల వస్తువులను అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాంచందర్ మాస్టర్, శివప్పసోకార్, ఉపాధ్యాయులు నల్లె శివరాజ్, సంతోషి, శరణబసవ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు



మక్తల్: పట్టణంలోని తిరుమలయ్య చెరువు కట్ట సమీపంలోని అనుగొండ-కర్నికి వెళ్లే రహదారిలో గురువారం గ్రామస్తులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు.. గుంతలను పూడ్చి మరమ్మతు పనులు చేపట్టారు. ఈ గుంతల రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులు పడటంతో స్పందించి పనులు చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్ అశోక్, మామిళ్ల కిష్టప్ప, రహిమాత్‌పాష, నర్సింహులు, సలాం పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపు



మరికల్: మండలం నుంచి మక్తల్ వెళ్లే జాతీయ రహదారి పస్పుల వద్ద ఓ డెంజర్ మలుపు ఉంది. అక్కడ చెట్లపొదలు ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించడం లేదు. దీంతో ఎన్నో వాహనాలు, బైక్‌లు ఢీకొన్న ఘటనలు ఉన్నాయి. మలుపు వద్ద ఉన్న ముళ్లపొదలను తొలగించి ప్రమాదాలను నివారించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కిష్టాపూర్‌లో తీరిన తాగునీటి కష్టాలు

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్‌లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి తన నిధులతో శివాలలయం వద్ద నీటి బోరును డ్రిల్లింగ్ చేశారు. గ్రామంలో తాగునీటి కష్టాలు తీర్చడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



బాలికల జట్టును అభినందిస్తున్న నర్సింహులు

నారాయణపేట రూరల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ నర్సింహులు అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో గురువారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ అండర్ -14 క్రీడాపోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన క్రీడలను ప్రారంభించి బాల, బాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా పోటీలు స్నేహ బావాన్ని పెంపొందిస్తాయని, గెలుపు, ఓటములను సమాంతరంగా తీసుకుకోవాలని కోరారు. ఆటల్లో రాణిస్తే ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక కోట పొందవచ్చన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక ధ్రుఢత్వం లభిస్తుందన్నారు. జీహెచ్‌ఎం వేణుగోపాల్, పీఈటీలు సాయినాథ్, వెంకటేష్, మౌలాలి, రామకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏఓగా రేష్మారెడ్డి



కోస్గి: గుండుమాల్ మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా రేష్మారెడ్డి గురువారం విధుల్లో చేరారు. ఈ మేరకు రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. మండల రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

మండల ఏఓగా అఖిలారెడ్డి

నర్వ: మండల ఏఓగా గురువారం అఖిలారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జి ఏఓగా పనిచేస్తున్న గణేష్‌రెడ్డి స్థానంలో ఆమె ఏఓగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో ప్రభుత్వ పరంగా అందే ప్రతి పథకాలను అమలు చేయించడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తామన్నారు.

కొత్తపల్లి మండల వ్యవసాయాధికారిగా

మద్దూరు: కొత్తపల్లి మండల వ్యవసాయాధికారిగా కె. రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ మండలానికి ఇన్‌చార్జిగా వ్యవహరించిన రామకృష్ణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో రైతుల అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తానని బాధ్యతలు చేపట్టిన రమేష్ తెలిపారు.



కె. రమేష్

రైతులకు గిట్టుబాట ధర చెల్లిస్తాం

ఊట్కూరు: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధరతోపాటు రూ. 500 బోనస్‌ను అధికంగా చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, తహసీల్దార్ రవి, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

నర్వ: రైతులు పండించిన ధాన్యంలో ఆఖరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చినమాట ప్రకారం సన్నరకానికి రూ.500 బోనస్ ఈ సీజన్‌కు అందిస్తామన్నారు. రైతులకు ధాన్యం దిగుబడికి ముందేకొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ డీఎం దేవదాసు, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, డైరెక్టర్లు వివేకనందారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడుదాం



ఊట్కూర్‌లో అవగాహన కల్పిస్తున్న కార్మికశాఖ అధికారులు

ఊట్కూరు: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడుదామని జిల్లా బాలకార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం పగిడిమారిలో బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని బాలలను ఎవరు పనిలో పెట్టుకొవద్దని ఆయన కోరారు. 14 సంవత్సరాలలోపు బాలబాలికలు బడిలో ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, రేణుక, గ్రామస్తులు విష్ణుమూర్తిగౌడ్, మొగులప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: బాలల హక్కులను సంరంక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి కరిస్మా అన్నారు. గురువారం మండల మండలంలోని క్యాతన్‌పల్లిలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు.. బాలల హక్కుల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. 18 ఏళ్ల లోపు చిన్నారులు ఏలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న కమిటీ సహాయం అందిస్తుందన్నారు. అనంతరం బాలల చట్టాలను వివరించారు. ఆర్ఐ రాములు, ఏఎస్ఐ అరుణ్, పంచాయతీ కార్యదర్శి సీత, ఉపాధ్యాయులు సునిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని జక్లేర్‌లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ నర్సింహులు బాలకార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈమేరకు.. వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని 14 సంవత్సరాలలోపు బాలలను ఎవరూ కూడా పనిలో పెట్టుకోవద్దని ఆయన కోరారు. బాలబాలికలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరిత్యా చర్యలుంటాయని ఆయన తెలిపారు. బడిబయటి పిల్లలందరూ బడిలో ఉండాలని సూచించారు.



దామరగిద్దలో మాట్లాడుతున్న అధికారి



మక్తల్‌లో..

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కురుమయ్య

నర్వ: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పనితనం ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ కురుమయ్య అన్నారు. గురువారం సాయంత్రం ఉందేకోడ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు.. ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వంద మంది పోలీస్‌లతో సమానంగా సీసీ కెమెరాలు నేరాల అదుపునకు ఉపయోపడుతాయన్నారు. సీసీ కెమెరాలతో నేరాల అదుపుతోపాటు రాత్రి వేళల్లో దొంగతనాలను నివారించొచ్చన్నారు. వాహనాల రాకపోకలను నిక్షిప్తం చేయడంలో సీసీ కెమెరాలు ఎంతో పనిచేస్తాయన్నారు. ముఖ్యమైన కేసుల ఛేదనలో సీసీ ఫుటేజీలు పరిశీలనకు వస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జగన్నాథం, బాల్‌దాసు, నరేందర్, ఉమాపతి, నీరజ్, కొండన్న, అశోక్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కానిస్టేబుల్ రాజురెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ



నేరడగంలో ఇంటింటి సర్వేచేస్తున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్

మాగనూర్: మండల పరిధిలోని నేరడగంలో 2023-2024 ఉపాధిహామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలో వచ్చిన అభ్యంతరాలపై గురువారం ఎంపీడీఓ రహ్మతుద్దీన్ తనిఖీ చేశారు. ఈ మేరకు.. ఆయన గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించారు. ఉపాధికూలీలతో మాట్లాడి పనులపై అడిగి తెలుసుకున్నారు. ఇందులో కొందరు గ్రామస్తులు తమ అభిప్రాయాలను లిఖీత పూర్వకంగా రాసి ఇచ్చారు. మరో రెండురోజుల పాటు గ్రామంలో తనిఖీ చేసి పూర్తి నివేదికను డీఆర్డీఓకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అర్జున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి



డీఈఓకు వినతి పత్రం అందిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట రూరల్: జూలై నెలలో బదిలీ పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయకపోతే ఆందోళన తప్పదని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ హెచ్చరించారు. గురువారం సాయంత్రం డీఈఓ ఎండీ అబ్దుల్ ఘనిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రెండు నెలలు కావస్తున్న రకరకాల షరతులతో రిలీవ్ చేయకుండా ఆపివేయడంతో ఆయా టీచర్లు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. నూతన ఉపాధ్యాయులు వచ్చిన తర్వాత రిలీవ్ అవుతామని ఆశతో ఎస్జీటీ ఉపాధ్యాయులు ఊరుకున్నారని ఇప్పుడు కొందరిని రిలీవ్‌చేసి కొందరిని చేయకపోవడంతో ఉపాధ్యాయుల మధ్య సర్వీసు సమస్య అవుతుందని, ఈ ఇబ్బందిని గుర్తించి వెంటనే రిలీవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, అంబర్‌నాథ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు నడిపించాలి



డీఎంకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



వినతి పత్రం అందిస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

నారాయణపేట రూరల్: జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. గురువారం డిపో మేనేజర్ లావణ్యకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం దగ్గరలోని పట్టణం, మండల కేంద్రానికి రావడం జరుగుతుందని, బస్సు సౌకర్యం పూర్తిస్థాయిలో లేనందున విద్యార్థులందరూ ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. విద్యాసంస్థలు దసరా పండగ సందర్భంగా సెలవులు ముగిసిన విద్యాసంస్థలకు వెళ్లడానికి బస్సులు తిప్పకుండా ఇతర ప్రాంతాలకు పంపడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు వైశాలి, విష్ణు, అంజి, పార్వతి, అరుణ, భార్గవి పాల్గొన్నారు.

● విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సులను దారి మళ్లించి లాభార్జన కోసం ప్రయత్నం చేస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆ సంఘం జిల్లా కన్వీనర్ నరేష్ హెచ్చరించారు. గురువారం స్థానిక డిపోలో సీఐ అలివేలమ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్ రెడ్డి, సతీష్ వెంకటేష్, ఓంకార్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘ప్రొటోకాల్‌ను తుంగలో తొక్కారు’



మాట్లాడుతున్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

నర్వ: ప్రభుత్వ నిధులచే నిర్మించిన భవనాల ప్రారంభోత్సవంలో ఏర్పాటు చేసే శిలాఫలకాలపై ప్రొటోకాల్‌ను పాటించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గత రెండు సార్లుగా ఎమ్మెల్యే ప్రారంభించిన కార్యక్రమంలో ప్రొటోకాల్‌ను విస్మరించారన్నారు. మండలంలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను స్వాగతిస్తామని, కనీస మర్యాద పాటించకపోతే అవసరమైతే అడ్డుకుంటామన్నారు. రైతులు తక్షణమే పత్తి పంటను ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించకపోవడంతో దళారులకు అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బీజేపీ నాయకులు హోటల్ హన్మంతురెడ్డి, రామ్‌రెడ్డి, విజయ్‌రామ్, అశోక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గుట్కా పాకెట్ల పట్టివేత

మద్దూరు: గుట్కా పాకెట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాంలాల్ తెలిపిన వివరాలిలా.. మద్దూరులో గుబ్బ నర్సింహయ్య శెట్టికు చెందిన సప్తగిరి కిరాణషాప్‌లో ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సయుక్తంగా దాడులు నిర్వహించారు. దాదాపు రూ.58,725 విలువ గల గుట్కా, జర్దా పాకెట్లను పట్టుకున్నట్లు తెలిపారు. షాపు యజమానిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేదించిన గుట్కా పాకెట్లు ఎవరైనా నిల్వ చేసినా, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



పర్మన్‌దొడ్డిలో పశువులకు టీకాను వేస్తున్న పశువైద్య సిబ్బంది

మద్దూరు: మండలంలోని దోరేపల్లి, మన్నాపూర్ గ్రామాల్లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను గురువారం వేశారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల పాడిరైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని పశువైద్యాధికారిణి సబితా సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అరుణ, యుద్ధంనాయక్, గోపాల మిత్రులు రవి, మల్లేష్, సుధాకర్‌రెడ్డి, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని పర్మన్‌దొడ్డిలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ వినయ్ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15నుంచి వచ్చే నెల 14వరకు గాలికుంటు వ్యాధినివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతుందని, తప్పకుండా పశువులకు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్ శశికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.